క్లుప్తంగా

పీసీసీ చీఫ్‌కు సత్కారం



మహేశ్‌కుమార్‌ను సత్కరిస్తున్న నాయకులు

పెద్దపల్లిరూరల్: టీపీసీసీ అధ్యక్షుడిగా నియమితుడైన మహేశ్‌కుమార్‌గౌడ్‌ను గురువారం పెద్దపల్లికి చెందిన సీనియర్ నాయకులు టీపీసీసీ కార్యదర్శి బి.రమేశ్‌గౌడ్ తదితర నాయకులు సత్కరించారు. ఈనెల 15న పదవీ బాధ్యతలు స్వీకరించే కార్యక్రమానికి తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

పారిశుధ్య పనుల పరిశీలన



పనులు పరిశీలిస్తున్న డీపీవో బుచ్చయ్య

సుల్తానాబాద్‌రూరల్: గ్రామాల్లో పారిశుద్యం లోపించకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య సూచించారు. గురువారం మండలంలోని గర్రెపల్లిలో పారిశుధ్య పనులు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతీ ఇంటి నుంచి తడి పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకారం శుక్రవారం గ్రామపంచాయతీల్లో ఓటర్ లిస్టు ముసాయిదా ప్రదర్శించాలని సూచించారు. ఎంపీడీవో దివ్యదర్శన్, పంచాయతీ కార్యదర్శి లచ్చయ్య తదితరులున్నారు.

గణేశ్ నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి

సుల్తానాబాద్: గణేశ్ నిజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు అన్నారు. మున్సిపల్ సమావేశ మందిరంలో సాధారణ నిర్వహిచారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణంలో సోమవారం జరగబోయే నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, రోడ్లపై గుంతలు పూడ్చివేస్తున్నామని తెలిపారు. వైస్ చైర్‌పర్సన్ బిరుదు సమతకృష్ణ, కౌన్సిలర్లు పసెడ్ల మమతసంపత్, నిషాద్ రఫీక్, పారుపల్లి రాజేశ్వరి, గణపతి, కేకట్ల గోపి, గొట్టం లక్ష్మీమల్లయ్య, అనుమల అరుణ బాబురావు, రేవెల్లి తిరుపతి, దున్నపోతుల రాజయ్య, గుర్రాల శ్రీనివాస్, మేనేజర్ అలీమొద్దీన్ పాల్గొన్నారు.

ఖాళీస్థలాల్లో మొక్కలు నాటాలి

ఓదెల: పరిసరాల పరిశుభ్రతతో అంటువ్యాధులు దూరమవుతాయని మండలం స్పెషల్ అధికారి, డిప్యూటీ సీఈవో సంధ్యారాణి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఆయాశాఖల అధికారులు, కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. డిప్యూటి సీఈవో మాట్లాడుతూ మండలంలో ఖాళీస్థలాలు, మైదాన ప్రాంతాలు, ప్రభుత్వ స్థలాలను గుర్తించి మొక్కలు నాటాలని ఆదేశించారు. ఎంపీడీవో తిరుపతి, ఎంపీవో షబ్బీర్, ఏఈఈ జగదీశ్ పాల్గొన్నారు.

సకాలంలో వేతనాలు చెల్లించాలి

గోదావరిఖని: సులభ్ కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.అశోక్ డిమాండ్ చేశారు. గురువారం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఆర్జీ–2 జీఎం కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. సర్క్యులర్ ప్రకారం ప్రతీనెల 7లోపు జీతాలివ్వాలని కోరారు. లలిత, వెంకటమ్మ, బుచ్చమ్మ, రమేశ్, మల్లేశ్, కళమ్మ, సరోజన, రాజేశ్వరి, శారద పాల్గొన్నారు.

హాస్టళ్లలో విద్యార్థులకు భద్రత కరువు

సుల్తానాబాద్: రాష్ట్రంలోని హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులకు భద్రత కరువైందని బీఆర్‌ఎస్ జిల్లా నాయకురాలు దాసరి ఉష ఆరోపించారు. మండలకేంద్రంలోని శాస్త్రీనగర్‌లోని టీజీఎస్ సోషల్ వెల్ఫేర్ ప్రభుత్వ హైస్కూల్లో ఆరోతరగతి విద్యార్థి మన్విత్ పాముకాటుకు గురైన విషయం తెలిసిందే. సమాచారం తెలుసుకున్న దాసరి ఉష గురువారం హాస్టళ్లను సందర్శించి, విద్యార్థులతో మాట్లాడారు. మాజీ ఎంపీటీసీ గుర్రం సంపత్, తెలంగాణ జాగృతి నాయకులు పాల్గొన్నారు.

అట్రాసిటి కేసులో కార్మిక నేత అరెస్ట్

గోదావరిఖని: అట్రాసిటి కేసులో ఏఐటీయూసీ నాయకుడు మడ్డి ఎల్లగౌడ్‌ను అరెస్ట్ చేసినట్లు గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. సింగరేణి కార్మికురాలు జనగామ స్వప్నను కులంపేరుతో దూషించి దాడిచేశాడని గతనెల 14న బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది. గోదావరిఖని ఏసీపీ రమేశ్ ఇరువర్గాలను విచారించారు. ఈమేరకు గోదావరిఖని కోర్టులో హాజరుపర్చగా రిమాండ్‌చేసి జైలుకు తరలించారు.



పాలకుర్తి: కురుమపల్లిలో కుంకుమపూజలు



ఓదెల: బాయమ్మపల్లెలో..



రామగిరి: కుంకుమ పూజల్లో మహిళలు



జ్యోతినగర్: పూజల్లో పాల్గొన్న మహిళలు

కుంకుమ పూజలు

కమాన్‌పూర్/పాలకుర్తి/రామగిరి/జ్యోతినగర్/గోదావరిఖనిటౌన్/ఫెర్టిలైజర్‌సిటీ/ఓదెల: నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లావ్యాప్తంగా నెలకొల్పిన గణేశ్ మండపాల వద్ద భక్తులు గురువారం కుంకుమ పూజలు చేశారు. ప్రత్యేక పూజలతో పాటు అన్నదానం చేశారు.



జ్యోతినగర్: భవానీ యూత్ మండపంలో..



కమాన్‌పూర్: జూలపల్లిలో..



గోదావరిఖనిటౌన్: పూజలో పాల్గొన్న మహిళలు



ఫెర్టిలైజర్‌సిటీ: కుంకుమ పూజలో మహిళలు



రామగుండం: రామగుండం మండలం నుంచి ఐదు మండలాలను కలిపే లింకు రోడ్డుతో పాటు ఇదే మార్గంలో ఉన్న గురుకుల విద్యాలయం, ఐటీఐ విద్యాసంస్థల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ఇరువైపులా భారీ గుంతలతో పాటు చిన్నపాటి వర్షానికే రోడ్డుపై నుంచి వరద నీరు వెళ్లడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఒకవేళ పెద్దంపేట నుంచి తిరిగి వెళ్లాలంటే రైల్వేగేటు అంతరాయంతో పాటు అదనంగా ఐదు కిలోమీటర్ల దూరం తిరిగి వెళ్లాలి. దీనిపై ప్రజాప్రతినిధులు దృష్టిసారించి రహదారిని పునరుద్ధరించి విద్యార్థులు, గ్రామీణ ప్రజల ఇక్కట్లను తొలగించాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
సీహెచ్ శ్రీకాంత్, రామగుండం కమిషనర్, సెల్ నం: 9849905878

వాట్సప్ చేయండి..

మా ఫోన్ నంబర్: 97053 46608

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

ఓటరు నమోదు సర్వే పూర్తి చేయాలి

జ్యోతినగర్: స్పెషల్ సమ్మరీ రివిజన్–2025లో భాగంగా ఓటరు నమోదు ఇంటింటి సర్వేను 100శాతం పూర్తి చేయాలని రామగుండం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అడిషనల్ కలెక్టర్ జె.అరుణశ్రీ ఆదేశించారు. ఎన్టీపీసీ రామగుండం టెంపరరీ టౌన్‌షిప్ ఉద్యోగ వికాస కేంద్రం మిలీనియం హాలులో గురువారం బూత్ లెవల్ అధికారులు, సూపర్‌వైజర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈనెల 13లోగా 100శాతం ఇంటింటి సర్వే పూర్తి చేయాలన్నారు. రామగుండం, అంతర్గాం, పాలకుర్తి తహసీల్దార్లు కుమారస్వామి, జ్యోతి, రమేశ్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ

మంత్రిని కలిసిన ఆర్జీ–1 జీఎం



గోదావరిఖని: రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును ఆర్జీ–1 జీఎం డి.లలిత్‌కుమార్ గురువారం హైదరాబాద్‌లో కలిశారు. మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు.

నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన

రామగుండం: అంతర్గాం మండలంలోని గోదావరి నది ఈనెల 16న నిర్వహించే గణపతి నిమజ్జనోత్సవ ఏర్పాట్లను గురువారం ఏసీపీ మడత రమేశ్, రామగుండం సీఐ ప్రవీణ్‌కుమార్, అంతర్గాం ఎస్సై వెంకటస్వామి, ఎంపీడీవో ఎంఏ అలీం తదితరులు పరిశీలించారు. మండల పరిధిలో సుమారు 60కి పైగా గణపతులను ప్రతిష్ఠించగా పట్టణ ప్రాంతాల్లో మరో 60వై విగ్రహాలను నిమజ్జనం చేసే అవకాశం ఉందని అంచనా వేశారు. ప్రస్తుతం గోదావరిలో వరద ఉధృతి కొనసాగుతున్న నేపథ్యంలో క్రేన్ల సహాయంతో వినాయక నిమజ్జనం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అందుకు గాను గోదావరినది ఒడ్డున ఫ్లడ్ లైట్స్, బందోబస్తు ఇతరత్రా ఏర్పాట్లపై పోలీసులు, అధికారులు సమీక్షించారు.



నది వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఏసీపీ, సీఐలు

రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపిక



వరుణ్‌కుమార్‌ను అభినందిస్తున్న టీచర్లు

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని పెగడపల్లి జెడ్పీ హైస్కూల్ విద్యార్థి సీహెచ్ వరుణ్‌కుమార్ రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చాటాడు. ఈనెల 14 నుంచి 16 వరకు నిర్మల్ జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు హెచ్‌ఎం కోటేశ్వర్‌రావు పేర్కొన్నారు. ఈసందర్భంగా గురువారం విద్యార్థిని ఉపాధ్యాయులు అభినందించారు. భవిష్యత్తులో జాతీయస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఫిజికల్ డైరెక్టర్ కుమారస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన నీరు అందించేందుకే ఆర్‌వో ప్లాంట్

ధర్మారం: గ్రామీణ ప్రాంత విద్యార్థులకు స్వచ్ఛమైన నీటిని అందించాలనే లక్ష్యంతో కోరమాండల్ ఇంటర్నేషనల్ కంపెనీ ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్‌వో ప్లాంట్లను ఏర్పాటు చేస్తోందని కంపెనీ వైస్ ప్రెసిడెంట్ జీవీ సుబ్బారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కోరమాండల్ ఇంటర్నేషనల్ కంపెనీ ఏర్పాటు చేసిన రూ.4లక్షల విలువైన ఆర్‌వో ప్లాంట్‌ను గురువారం జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, కంపెనీ వైస్ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి ప్రారంభించారు. మండల విద్యాధికారి ఛాయాదేవి, సీనియర్ జోనల్ మేనేజర్ సజన్‌కుమార్, టీచర్లు అరుణ, అంజయ్య, సీనియర్ అగ్రనామిస్ట్ వినోద్, జిల్లా మార్కెటింగ్ అధికారి రాహుల్, డీలర్లు కిషన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న కోరమాండల్ వైస్ ప్రెసిడెంట్ జీవీ సుబ్బారెడ్డి

మిత్రునికి ఆర్థిక చేయూత

పాలకుర్తి: అకాల మరణం చెందిన స్నేహితుని కుటుంబానికి మేమున్నామంటూ బాసటగా నిలిచారు చిన్ననాటి స్నేహితులు. పాలకుర్తి మండలం బసంత్‌నగర్‌లోని సుభాష్‌నగర్‌లో నివాసముండే కన్నం మహేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. మహేశ్‌తో పాటు స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదివిన 2007–08 బ్యాచ్ విద్యార్థులు తమవంతుగా సేకరించిన రూ.60వేలు మహేశ్ కూతురు త్రిపుర పేరుమీద స్థానిక పోస్టాఫీస్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. సంబంధిత పత్రాలను గురువారం మహేశ్ భార్య శిరీషకు అందజేశారు.

విద్యార్థుల క్షేత్ర పర్యటన

రామగుండం: పట్టణంలోని జెడ్పీ హైస్కూల్‌కు చెందిన ఆరో తరగతి విద్యార్థులు గురువారం క్షేత్ర పర్యటనలో భాగంగా స్థానిక పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించారు. యూపీహెచ్‌సీ, పీహెచ్‌సీలలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలతో పాటు విధివిధానాలను మెడికల్ ఆఫీసర్ తిరుమల విద్యార్థులకు అవగాహన కల్పించారు.

సంక్షిప్త వార్తలు

● **సీఎంపీఎఫ్ కుంభకోణంపై విచారణ జరపాలి**

గోదావరిఖని: సీఎంపీఎఫ్ (కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్) కుంభకోణంపై సీబీఐ విచారణ జరపాలని బీఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. గురువారం జీడీకే–5 ఓసీపీలో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. సీఎంపీఎఫ్‌లో రూ.వెయ్యి కోట్ల కుంభకోణం జరిగిందన్నారు. సొమ్మును రికవరీ చేసి సీఎంపీఎఫ్ ట్రస్ట్‌లో జమ చేయాలని కోరారు. నాయకులు సారంగపాణి, కర్రావుల మహేశ్, పల్లె శ్రీనివాస్, మాదాసి రవీందర్, ఆకుల హరిణ్ పాల్గొన్నారు.

● **డిప్యూటీ సీఎం పర్యటన అడ్డుకుంటాం**

ధర్మారం: రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ చేసిన తర్వాతే ధర్మపురి నియోజకవర్గంలో అడుగు పెట్టాలని, లేనిపక్షంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటనను అడ్డుకుంటామని బీఆర్‌ఎస్‌మండల అధ్యక్షుడు రాసూరి శ్రీధర్ అన్నారు. ధర్మారంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీధర్‌తో పాటు సహకార సంఘాల ఫోరం జిల్లా చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, నాయకులు ఆవుల శ్రీనివాస్, కాంపెల్లి చంద్రశేఖర్, ఎగ్గెల స్వామి పాల్గొని మాట్లాడారు.

● **వడ్కాపూర్ పాఠశాల సందర్శన**

జూలపల్లి: మండలంలోని వడ్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను గురువారం ఇన్‌చార్జి జిల్లా విద్యాధికారి సీహెచ్.వీఎస్ జనార్ధనరావు సందర్శించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ లక్ష్య సాధనలో పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. గణిత ఉపాధ్యాయురాలు వీణను సన్మానించారు. హెచ్‌ఎం రమేశ్, టీచర్లు ఉన్నారు.

● **పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి**

సుల్తానాబాద్: పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టీపీయూఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్యాల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ పాఠశాలల్లో గురువారం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు.

● **పీఆర్‌సీ అమలు చేయాలి**

జూలపల్లి: ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన పెండింగ్ బాకాయిల బిల్లులను వెంటనే చెల్లించాలని, పీఆర్‌సీని అమలు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్యాల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సంఘం సభ్యత్వ నమోదును గురువారం నిర్వహించారు.

● **గణేశ్ నిమజ్జనానికి ఏర్పాట్లు**

మంథని: మంథని గోదావరి నదిలో గణేశ్ నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమ తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గోదావరి తీరంలో గత ఈతగాళ్లు, సీసీ కెమెరాల బిగింపు, తాగునీటి సౌకర్యం ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

● **రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక**

గోదావరిఖనిటౌన్: స్థానిక కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాలకు చెందిన ఇంటర్ విద్యార్థులు రేపాల వంశీకృష్ణ, బుర్ర సిద్ధు, మంద కౌశిక్ ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో ప్రతిభ కనబరిచి ఈ నెల 21, 22, 23 తేదీలలో రాజన్న సిరిసిల్లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల చైర్మన్, డైరెక్టర్ నాగండ్ల జమున, రవికుమార్, ప్రిన్సిపాల్ ఎం.వెంకన్న, తిరుపతిరెడ్డి, ప్రశాంత్ అభినందించారు.

● **సభ్యత్వ నమోదులో రాష్ట్రం ముందంజ**

ధర్మారం: బీజేపీ సభ్యత్వ నమోదులో తెలంగాణ దేశంలోనే ముందుందని పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన మండలస్థాయి కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు. ప్రతీ గ్రామంలో పార్టీ సభ్యత్వ నమోదు చేయించాలని కోరారు. ధర్మపురి నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నం అంజయ్య, కన్వీనర్ కొమ్ము రాంబాబు, మండల అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● **డీజే నిర్వాహకుల బైండోవర్**

ముత్తారం: మండలంలోని డీజే నిర్వాహకులను గురువారం పోలీస్‌స్టేషన్‌లో బైండోవర్ చేసినట్లు ఎస్సై నరేశ్ తెలిపారు. వినాయక ఉత్సవాలు, ఊరేగింపులో డీజేలు పెట్టరాదని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు.

● **నిమజ్జనం ప్రశాంతంగా జరపాలి**

సుల్తానాబాద్: గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూడాలని ఉందని తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మినీ కలెక్టరేట్‌లో ఉన్న తహసీల్దార్ కార్యాలయంలో గురువారం పలువురు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, ఎస్ఐ శ్రవణ్‌కుమార్, చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి పాల్గొన్నారు.

● **రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక**

సుల్తానాబాద్: రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే 34వ సబ్ జూనియర్ ఖోఖో పోటీల్లో పాల్గొనే ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టుకు పట్టణానికి చెందిన అల్ఫోర్స్ విద్యార్థి నాంపల్లి సిద్ధార్థ ఎంపికయ్యారాడు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి సిద్ధార్థను అభినందించారు.

● **ఆర్టీసీలో వైద్యపరీక్షలు**

గోదావరిఖనిటౌన్: గ్రాండ్ హెల్త్ చాలెంజ్–ఎస్(స్పాస్)లో భాగంగా ఆర్టీసీ ఉద్యోగుల జీవిత భాగస్వాములకు ఉచిత వైద్య పరీక్షలను మొదటిసారిగా గురువారం నుంచి స్థానిక ఆర్టీసీ డిపోలో చేపట్టినట్టు గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం.నాగభూషణం తెలిపారు. డిపో ఉద్యోగులు సంధ్యారాణి, శంకరయ్య, కే.ఆర్‌రెడ్డి, నల్ల సంపత్, సృజన, స్వామి పాల్గొన్నారు.

● **భూసార పరీక్షలపై అవగాహన**

పెద్దపల్లిరూరల్: పంట దిగుబడులను సాధించే భూములు సారవంతమైతేనే అధిక దిగుబడులు వస్తాయని శాస్త్రవేత్త కిరణ్ అన్నారు. పెద్దపల్లిలోని బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం భూసార పరీక్షల ప్రాముఖ్యత, మట్టి నమూనాల సేకరణపై అవగాహన కల్పించారు.

క్రమశిక్షణతో విధులు నిర్వహించండి

రామగిరి: ఏపీఏ ఏరియాలోని ఎంవీటీసీలో 48రోజులు శిక్షణ పూర్తయిన డిపెండెంట్లకు గురువారం ఏపీఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు జీఎం కార్యాలయంలో పోస్టింగ్ ఉత్తర్వులు అందజేశారు ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలన్నారు. విధి నిర్వహణలో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. సింగరేణి సంస్థలో ఉన్నతస్థాయి ఉద్యోగాలు సాధించడానికి ప్రస్తుతం చాలా అవకాశాలున్నాయని, సద్వినియోగం చేసుకొని పదోన్నతి పొందాలని ఆకాంక్షించారు. ప్రతీ ఉద్యోగి సింగరేణి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ప్రాజెక్టు అధికారి కె.నాగేశ్వరరావు, ఎస్ఓటూ జీఎం బి.సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ బి.సుదర్శనం, ప్రాజెక్టు ఇంజనీర్ టి.రఘురాం, ఎంవీటీసీ మేనేజర్ మల్లన్న, జూనియర్ అసిస్టెంట్ క్రాంతికిరణ్ పాల్గొన్నారు.



నియామక పత్రాలు అందిస్తున్న జీఎం వెంకటేశ్వర్లు

అప్రెంటిస్‌షిప్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

గోదావరిఖని: అప్రెంటిస్‌షిప్ శిక్షణకు ఐటీఐ పూర్తి చేసిన యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవచ్చని ఆర్జీ–2 జీఎం ఎల్వీ సూర్యనారాయణ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. 11 ఏరియాల్లో అప్రెంటిస్‌షిప్ చేసేందుకు ఏరియాలోని సింగరేణి ఉద్యోగుల పిల్లలు, మాజీ ఉద్యోగుల పిల్లలు, ప్రాజెక్టు ప్రభావిత, పునరావాస గ్రామాల యువత నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. 2024–25 సంవత్సరానికి గాను వివిధ ట్రేడ్‌ల ఐటీఐ అభ్యర్థులకు మినిస్టరీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్, ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ (ఎంఎస్‌డీఈ) రీజినల్ డైరెక్టర్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు సింగరేణిలో నేషనల్ అప్రెంటిస్‌షిప్ ప్రమోషన్ స్కీమ్(యన్ఏపీఎస్) వెబ్ పోర్టల్‌లో ముందుగా అభ్యర్థులు వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. శిక్షణ పొందేందుకు అర్హులైన అభ్యర్థులు (www. apprenticeshipindia. org) పోర్టల్‌లో తమ పేర్లు నమోదు చేసుకున్న తర్వాత మాత్రమే కంపెనీ వెబ్ పోర్టల్ (www. sccimines. com/ apprenticeship) లో నమోదు చేసుకోవాలన్నారు. లేకుంటే దరఖాస్తులు తిరస్కరించబడుతాయని పేర్కొన్నారు. సింగరేణి వెబ్ పోర్టల్ ఈనెల 7నుంచి 23 వరకు తెరిచి ఉంటుందన్నారు. ఈ నెల 24లోపు ఏరియాలోని ఎంవీటీసీ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని జీఎం సూచించారు.

ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోండి

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి ఆర్జీ–2ఏరియా సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ కోర్సు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సేవాసమితి అధ్యక్షురాలు మాలతి అన్నారు. యైటింక్లయిన్‌కాలనీ సెక్టర్–3సింగరేణి పాఠశాలలో నిర్వహిస్తున్న కంప్యూటర్ శిక్షణ తరగతులను గురువారం ఆమె పరిశీలించారు. శిక్షణ తీసుకుంటున్న మహిళలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సింగరేణి కార్మిక పిల్లలకే కాకుండా సింగరేణి ప్రభావిత గ్రామాల మహిళలు, యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా వృత్తి విద్య కోర్సులతో పాటు అన్ని రకాల శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. డీవైపీఎం కోఆర్డినేటింగ్ అధికారి వేణుగోపాల్, పాఠశాల హెచ్‌ఎం సుందర్‌రావు, సేవా సమితి కోఆర్డినేటర్ దేవారెడ్డి, కంప్యూటర్ శిక్షకురాలు రమ్య పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న మాలతి



పాలకుర్తి: కోలాటం ఆడుతున్న చిన్నారులు



రామగిరి: శోభాయాత్రలో ప్రిన్సిపాల్ శ్రీధర్‌రెడ్డి

నిమజ్జనానికి తరలిన గణనాథులు

పాలకుర్తి: మండల పరిధిలోని పుట్నూర్ గ్రామ గ్లోబల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన వినాయకుడిని గురువారం నిమజ్జనానికి తరలించారు. ప్రధానోపాధ్యాయులు సతీశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రామగిరి: గణేశ్ ఉత్సవాలలో భాగంగా మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం గణనాథుడి శోభాయాత్ర నిర్వహించారు. ఐదు రోజుల పాటు పూజలందుకున్న గణనాథుడికి విద్యార్థులు, సిబ్బంది వీడ్కోలు పలికారు. కళాశాల ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్‌రెడ్డి, ఘనంగా గణనాథుడి శోభయాత్ర, డీఈఈ సతీశ్, ఆఫీస్ సూపరింటెండెంట్ రవికుమార్, లైబ్రరీ ఇన్‌చార్జి రమణ, పరిపాలనాధికారి సుమన్ పాల్గొన్నారు.

ఏచూరికి నివాళి

పెద్దపల్లిరూరల్: సీపీఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి ఏచూరి సీతారాంకు సీపీఎం జిల్లా కార్యదర్శి ముత్యంరావు, సీపెల్లి రవీందర్, జ్యోతి నివాళి అర్పించారు. గురువారం పెద్దపల్లి బస్టాండ్ ప్రాంతంలో సీతారాం చిత్రపటం వద్ద నివాళి అర్పించారు. నాయకులు దిలీప్, ప్రశాంత్, సందీప్, శ్రావణ్, రామలక్ష్మి ఉన్నారు.

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి సెంటర్‌లో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం చిత్రపటానికి సీపీఎం ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ కార్యదర్శి ఎం రామాచారి నివాళి అర్పించారు. సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ

రామగుండం: పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయం జూనియర్ కళాశాలలో లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్న రజిత గురువారం అబాది రామగుండంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటుబుక్స్ అందజేశారు.